క్లుప్తంగా

వార్షిక రుణ ప్రణాళికపై శిక్షణ


పమిడిముక్కల: స్థానిక మండల మహిళా సమైక్య కార్యాలయంలో శుక్రవారం 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వీఓఏలు, ఎన్యూమరేటర్లకు వార్షిక రుణప్రణాళిక, జీవనోపాదుల ప్రణాళిక తయారీపై మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వెలుగు ఏపీఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో 1325 గ్రూపుల్లో 13250 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. సంఘ సభ్యులు పొదుపు మొత్తం, సామాజిక స్థితి, కుటుంబ అవసరాలు, అప్పు వివరాలు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. జీవనోపాదుల కోసం పాడిపంటలు, ఆవులు, గేదెలు, ప్రకృతి వ్యవసాయం, ఆహారఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ సౌకర్యం, ఆదాయ వనరులు పెంపుపై ప్రణాళిక తయారుచేయాల న్నారు.

మొవ్వ ఏఎంసీ కమిటీ చైర్మన్‌గా శివరామయ్య



మొవ్వ: మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కూచిపూడికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు దోనేపూడి దోనేపూడి శివరామయ్యను వరించింది. తొలి విడతగా ప్రకటించిన 47 మార్కెట్ కమిటీ చైర్మన్‌లలో రెండు బీజేపీ కేటాయించగా అందులో ఒకటి కూచిపూడికి దక్కటం విశేషం. సీనియర్ నాయకులు దోనేపూడి శివరామయ్య ప్రస్తుతం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా, రెడ్ క్రాస్ సొసైటీ జీవిత సభ్యులుగా, కూచిపూడి రోటరీ క్లబ్ అనుసంధానమైన రోటరీ గ్రామ వికాస సమితి కూచిపూడి చైర్మన్‌గా, స్వచ్ఛ కూచిపూడిలో క్రియాశీలక సభ్యులుగా కొనసాగుతున్నారు.

గుడ్లవల్లేరు ఏఎంసీ చైర్మన్‌గా పొట్లూరి...



గుడ్లవల్లేరు: వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పొట్లూరి రవికుమార్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన గతంలో పీఏసీఎస్ అధ్యక్షుడిగా పని చేశారు. నూతన చైర్మన్ రవికుమార్‌ను ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, మాజీ జెడ్పీటీసీ కొసరాజు బాపయ్యచౌదరి, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, లయన్స్ మాజీ చైర్మన్ పోలవరపు వెంకట్రావు, మాజీ సర్పంచ్ చాపరాల బాలాజీ అభినందించారు.

మల్లేశ్వరస్వామి గ్రామోత్సవం

మండవల్లి: మండవల్లిలో కొలువై ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి 43వ వార్షిక కల్యాణోత్సవాలు ముగింపును పురస్కరించుకుని శుక్రవారం గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకుడు గూడూరు భవానీశంకర్ వేద మంత్రోచ్ఛరణలతో పూర్ణాహుతి, త్రిశూల స్నానం చేయించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో శ్రీ స్వామి వారి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఘనంగా మేళతాళాలతో పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు.

డ్రెయినేజీ నిర్మాణ పనుల పరిశీలన

బల్లిపర్రు(పామర్రు): డ్రెయినేజీ నిర్మాణ పనులు చురుగ్గా నిర్వహించాలని ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ తెలిపారు. మండల పరిధి బల్లిపర్రు గ్రామంలో చేపట్టిన డ్రెయినేజీ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామంలో పీఎంఈజీవై పథకం కింద రూ.18లక్షలతో డ్రెయిన్ నిర్మాణం చేపట్టామని చెప్పారు. గ్రామస్తులు ఎవ్వరికీ ఏ ఇబ్బందులు లేకుండా పనులను నిర్వహించాలని పేర్కొన్నారు. సర్పంచ్ నిమ్మగడ్డ సుధాకర్, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు కాకొల్ల రాజ్యలక్ష్మి, స్థానికులు కుందేటి రాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ ప్రారంభం

కైకలూరు: ట్రాక్టర్ ద్వారా తాగునీటి సరఫరా చేసే వాటర్ ట్యాంక్‌ను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కైకలూరు పెద్ద మసీదు వద్ద శుక్రవారం ప్రారంభించారు. కైకలూరుకు చెందిన బుడా సాహెబ్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఎండీ.గాలిబ్‌బాబు ఆర్థిక సాయంతో ట్యాంకర్‌ను తయారు చేయించారు. కలిదిండి మండలంలో ప్రజల నీటి సరఫరాకు దీనిని వినియోగిస్తామన్నారు. దాతను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం పెద్ద మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

మహిళా రక్షణపై అవగాహన

గుడ్లవల్లేరు: అంగలూరు డైట్ కళాశాలలో శుక్రవారం మహిళా రక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సబ్ డివిజనల్ శక్తి టీమ్ సభ్యులతో కలిసి విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, మహిళా రక్షణ, డయల్ 112, 1930 తదితర విషయాలపై అవగాహన కల్పించారు. సదస్సును ఎస్.ఐ ఎన్.వి.వి.సత్య నారాయణ నిర్వహించారు.

రేపు గుడ్లవల్లేరులో శాంతి ర్యాలీ

గుడ్లవల్లేరు: దైవ సేవకుడు డాక్టర్ పగడాల ప్రవీణ్‌ను హతమార్చినందుకు నిరసనగా ఆదివారం గుడ్లవల్లేరు ఆర్.సి.యం చర్చి దగ్గర నుంచి నిరసన శాంతి ర్యాలీని నిర్వహించనున్నామని వైఎస్సార్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ లింగం జాన్‌బెన్నీ శుక్రవారం తెలిపారు. సేవకులు, సంఘ పెద్దలు, యువతీ యువకులు భారీ ఎత్తున హాజరు కావాలని కోరారు.

తగ్గిన మినుము దిగుబడులు

- ఎకరానికి మూడు నుంచి నాలుగు బస్తాలు మాత్రమే రాక
- ముమ్మరంగా సాగుతున్న మినుముతీత

గుడ్లవల్లేరు: ఈ ఏడాది మినుము పంట ఆశించిన స్థాయిలో దిగుబడులు రాలేదని రైతులు అంటున్నారు. గతంతో పోల్చుకుంటే దిగుబడి బాగా తగ్గిందని వాపోతున్నారు. మినుము పైరులో మారుకాయ మచ్చల పురుగు, పొగాకు లద్దె పురుగు, ఎల్లోమజాకా తెగుళ్ల మూకుమ్మడిగా దాడి చేయడంతో దిగుబడిపై ప్రభావం చూపింది. ఎకరానికి మూడు నుంచి నాలుగు బస్తాల దిగుబడి మాత్రమే వస్తుందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో మినుము తీతలు ముమ్మరంగా సాగుతున్నాయి. గుడివాడ నియోజకవర్గంలో 47 వేల ఎకరాల్లో మినుము పంట సాగు చేశారు. ఇప్పటికే దాదాపుగా 80 శాతం మేరకు పంట రైతుల గూటికి చేరింది. మిగిలిన పంటను చేర్చుకునేందుకు చకచకా కాయతీతల్ని పూర్తి చేసుకుంటున్నారు. నూర్పిళ్లు నిర్వహించి, పోతలు పోసి, పంటను చేర్చుకునే పనుల్లో రైతులంతా నిమగ్నమయ్యారు.

ఖరీఫ్‌లో తగ్గిన వరి దిగుబడులు.....

అకాల వర్షాలు, సాగునీటి ఎద్దడితో ఖరీఫ్‌లో వరి దిగుబడులు అంతంతమాత్రంగానే రైతులకు చేతికి అందాయి. ఈ తరుణంలో మినుములో ఆశించిన స్థాయిలో దిగుబడులు వస్తే వరి సాగులో



కాయతీత పనుల్ని నిర్వహిస్తున్న మహిళా కూలీలు

వచ్చిన నష్టాన్ని భర్తీ చేసుకోవచ్చునని భావించారు. కానీ రైతుల ఆశలు అడియాశలయ్యాయి. కొంతమంది రైతులు దిగుబడులు బాగా ఉంటాయని వేయి కళ్లతో ఎదురు చూస్తే... నిరాశే ఎదురైంది. ఈ నెలాఖరుకు మినుము తీతలు ప్రారంభం కావాల్సి ఉండగా ఇప్పటి నుంచే సింగలూరులో రైతులు మినుమును తీయించేస్తున్నారు. ఈ కారణంగా ఎకరానికి ఆరు బస్తాల వరకు ఆశించిన రైతుల ఆశ నిరాశగానే మిగిలింది. ఎకరానికి మూడు నుంచి నాలుగు బస్తాలే చేతికి అందుతున్నాయని ఆందోళనకు గురవుతున్నారు. ఎకరానికి 22 నుంచి 23 మంది కూలీలు పడుతున్నారు. ఒక్కో కూలికి రూ.250 నుంచి రూ.300వరకు



పోత పోస్తున్న దృశ్యం

ఎకరానికి రూ.7వేల వరకు మినుము తీతలకే ఖర్చవుతుందని రైతులు చెబుతున్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలని ధర్నా

కోసూరు(మొవ్వ): విద్యుత్ చార్జీలు తగ్గించాలని రాష్ట్రవ్యాప్తంగా సీపీఎం చేపట్టిన నిరసనలో భాగంగా మొవ్వ మండలం కోసూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చార్జీలు తగ్గించాలని, సర్దుబాటు చార్జీలు ప్రభుత్వమే భరించాలని, స్మార్ట్ మీటర్లు బిగింపు నిలుపుదల చేయాలని, అదానితో గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పొందాలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల కార్యదర్శి శీలం నారాయణరావు, పార్టీ సీనియర్ సభ్యులు బత్తిన రామచంద్రరావు, మురహరి రెడ్డి, కొడాలి కరుణాకరరావు, బొల్లా సుబ్రహ్మణ్యం, సీఐటీయూ నాయకులు కొడాలి శ్రీనివాసరావు, కాకి రాజశేఖర్, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, సీతాదేవి, దుర్గారాణి, వెంకటసుబ్బమ్మ, నాగేశ్వరమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి

గుడివాడ టౌన్: కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేవారు. ఏలూరు రోడ్‌లోని సబ్ స్టేషన్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ



కోసూరులో సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

ఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సీపీ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు తమను గెలిపిస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల అనంతరం దుర్మార్గంగా రెట్టింపు విద్యుత్ చార్జీలు వసూళ్లు చేస్తుందన్నారు. ఇచ్చిన మాటను నిలుపుకోడానికి కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా ప్రయత్నించాలన్నారు. లేకుంటే ప్రజలను మేల్కొలిపి మరిన్ని పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు పి. రజిని, ఎల్. సురేంద్ర, యెషయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం, వై. వెంకటేశ్వరరావు, కిషోర్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు

గుడివాడ టౌన్: ఏపీ ట్రాన్స్‌కో నున్న 220 కేవీ పరిధిలోని గుడివాడ ట్రాన్స్ మిషన్ లైన్‌లలో లైన్ల ఆధునికీకరణ, మరమ్మతులు కారణంగా ఈ నెల 31వ తేదీ వరకు విద్యుత్ సరఫరాలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు అంతరాయాలు కలిగే అవకాశం ఉందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఆపరేషన్స్) ఎస్. కోటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే సాధారణ విద్యుత్ సరఫరా వినియోగదారులకు ఇబ్బంది కలిగే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. పామర్రు, మచిలీపట్నం, అవనిగడ్డ, చిగురుకోట ఉప కేంద్రాల పరిధిలో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడవచ్చని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

నేడు అవగాహన సదస్సు

గుడివాడ టౌన్: అకౌంటెంట్స్ డేను పురస్కరించుకుని గుడివాడ డివిజన్ అకౌంటెంట్స్ అసోసియేషన్ అండ్ కృష్ణా జిల్లా టాక్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆడిటర్ ఎం.ఆర్. ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సత్యనారాయణపురంలోని ఐఎంఏ హాలులో శనివారం ఈ సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ జీఎస్టీ గుడివాడ రేంజ్ సూపరింటెండెంట్ సీహెచ్ గాయత్రి, అసిస్టెంట్ కమిషనర్ కమర్షియల్ టాక్స్ గుడివాడ రేంజ్ కేఎస్ఆర్ఎన్ సతీష్‌బాబు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

గుడివాడ టౌన్: బాలికలు వారి పరిరక్షణ కోసం ప్రభుత్వం చేసిన చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలని 11వ అదనపు జిల్లా జడ్జి జి. సుబ్రహ్మణ్యం అన్నారు. ఏకేటీపీ మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఫోక్సో చట్టంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల మీద ఏదైనా అఘాయిత్యం జరిగినప్పుడు ముందుగా తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియ చేయాలని సూచించారు. కోర్టు కేసులవుతాయని భయపడి చాలామంది తమకు జరిగిన అవమానాలను భరిస్తూ కుంగిపోతున్నారన్నారు. సంఘంలో ఏ విధమైన విమర్శలకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రత్యేకించి బాలికలకు న్యాయం చేసేందుకు అనేక చట్టాలు



మాట్లాడుతున్న 11వ అదనపు జిల్లా జడ్జి సుబ్రహ్మణ్యం

ఉన్నాయని పేర్కొన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, టూటౌన్ ఎస్సై వి. జాస్మిన్, న్యాయవాదులు ఎండి. రఫీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

గుడివాడ టౌన్: ఆర్కే వారియర్స్ సేవా కార్యక్రమాల్లో భాగంగా అనాథ శవానికి శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. స్థానిక ముబారక్ సెంటర్‌లో గత కొంత కాలంగా అనాథగా జీవిస్తున్న వృద్ధురాలు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న ఆర్కే వారియర్స్ వ్యవస్థాపకుడు మాచర్ల రామకృష్ణ (ఆర్కే) తమ సహచరులతో కలిసి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారియర్స్ సభ్యులు గాదె చరణ్, లంకా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పాల సంఘాలకు రూ.1.3 కోట్లు బోనస్

పామర్రు: క్లస్టర్ పరిధిలోని పాల సంఘాలకు మూడవ విడతగా రూ.1.3 కోట్ల బోనస్ కృష్ణా మిల్క్ యూనియన్ విడుదల చేయటం అభినందనీయమని కృష్ణా మిల్క్ యూనియన్ జిల్లా ట్రస్టు బోర్డు జిల్లా సభ్యులు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక పామర్రు పాల శీతల కేంద్రంలో క్లస్టర్ పరిధిలోని సంఘాల అధ్యక్షులు సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమష్టి కృషితో పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి మరింతగా కృషి చేస్తామని చెప్పారు. బుడమేరు వరద ముంపు సమయంలో 42 రోజుల పాటు విజయవాడ పాల ఫ్యాక్టరీ మూతబడి రూ.24 కోట్లు నష్టం వాటిల్లినప్పటికీ లీటరు పాలకు రెండు రూపాయలు పెంచటం, క్రమం తప్పకుండా బోనస్ ఇస్తుందని వెల్లడించారు.



మాట్లాడుతున్న బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి

ఈ కార్యక్రమంలో సీడ్ కమిటీ మెంబర్ గంధం సుజాత, సంఘ అధ్యక్షులు నిమ్మగడ్డ సుధాకర్, చాపరాల వెంకట రమణ, మండవ కోటేశ్వరరావు, ఎంవీబీ కుటుంబరావు, జూరువరపు ఏసు, మున్నంగి సురేష్‌రెడ్డి, కొసరాజు సాంబశివరావు, మట్టా నారాయణ, మస్తానరావు, కాకర్ల వీర శ్యామ సుందరరావు, చందన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఫణిభూషణరావుకు నివాళి

గుడ్లవల్లేరు: కౌతవరం వైఎస్సార్ సీపీ నాయకుడు బాడిగ భాస్కరరావు (నాని) తండ్రి బాడిగ ఫణిభూషణరావు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం నివాళులర్పించారు. ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, పార్టీ మండల అధ్యక్షుడు శాయన రవి, సర్పంచ్ కోటప్రోలు నాగు, పార్టీ నాయకులు భాషా, సలాం, శాయన హరిబాబు, కోటప్రోలు బాబురావు, పంతగాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పుల్లేరు కాలువ కట్ట పరిశీలించిన డీపీఓ

తోట్లవల్లూరు: బొడ్డపాడు వద్ద పుల్లేరు కాలువ కట్టను జిల్లా పంచాయతీ అధికారి జె. అరుణ శుక్రవారం పరిశీలించారు. కంకిపాడు మండలం ప్రొద్దుటూరులో పారిశుద్ధ్యం పరిశీలనకు విచ్చేసిన ఆమె పుల్లేరు కాలువకట్టను కూడా సందర్శించారు. కాలువ కట్టపై ప్రొద్దుటూరు పంచాయతీ సిబ్బంది ఇష్టానుసారం చెత్త, వ్యర్థాలు వేస్తున్నారని బొడ్డపాడు సర్పంచ్ మూడే శివశంకర్ ఇటీవల కలెక్టర్, డీపీఓలకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో డీపీఓ అరుణ ప్రత్యేకంగా పుల్లేరు కాలువ కట్టను సందర్శించి పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కలిగేలా ఎలాంటి చెత్త, వ్యర్థాలు కాలువ



బొడ్డపాడు వద్ద పుల్లేరు కాలువ కట్టను పరిశీలిస్తున్న డీపీఓ అరుణ

కట్టపై వేయవద్దని ప్రొద్దుటూరు పంచాయతీ సిబ్బందిని ఆమె ఆదేశించారు.

నూరుశాతం పన్నులు వసూలు చేయాలి



పామర్రు: పన్నులు నూరు శాతం వసూలు చేసి గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ జె.అరుణ ఆదేశించారు. పామర్రులో పన్నుల వసూళ్ల తీరును శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ నెల 31తేదీ లోగా వంద శాతం వసూళ్లు పూర్తి చేయాలని కోరారు. పన్నుల వసూళ్లపై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మురుగునీరు, వ్యర్థాలను రోడ్లపై వేయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతీ పరిధిలో పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. తాగునీటిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

గుడివాడటౌన్: గుడివాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. 2025–26 సంవత్సరానికి గానూ నిర్వహించిన ఈ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తుమ్మలచర్ల శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా వీవీకె దుర్గా ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా బి. క్రాంతి, కోశాధికారిగా యు. కోటేశ్వరరావు, గ్రంథాలయ కార్యదర్శిగా పి. వెంకటరాజు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన న్యాయవాది పటాన్ బాజీఖాన్ తెలిపారు.



వీరితో పాటు జాయింట్ సెక్రటరీగా జీఎస్‌హెచ్ తిరుమలరావు, స్పోర్ట్స్ కార్యదర్శిగా ఎం. లక్ష్మి, మహిళా ప్రతినిధిగా సీహెచ్ ప్రమీలారాణి, 16 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు.

దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

మండవల్లి: వివిధ కార్పొరేషన్ల ద్వారా అందించే రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. అర్హత సాధించిన లబ్ధిదారుల లిస్టును సంబంధిత బ్యాంకులకు పంపించనున్నట్లు ఎంపీడీఓ రామలింగేశ్వరరావు పేర్కొన్నారు.

భద్రాచలానికి భక్తుల పాదయాత్ర

పామర్రు: భద్రాచలంలో ఏప్రియల్ 6న జరిగే శ్రీరామనవమి రాముల వారి కళ్యాణం వీక్షించడానికి ఏటా కృష్ణా జిల్లా పామర్రు మండలం జుఝవరం గ్రామం నుంచి శ్రీరామ పాదం పేరిట శ్రీరామ నినాదంతో 72 మంది భక్తులు కాలి నడకన శుక్రవారం బయలు దేరారు. వీరికి మార్గ మధ్యలో పామర్రు మండలం పెదమద్దాలి శివారు కొత్తూరు గ్రామంలోని శ్రీ రామాలయం వద్ద పామర్రు కళా పరిషత్ అధ్యక్షులు నూతలపాటి త్రివిక్రమరావు, గౌరవ అధ్యక్షుడు పీఎంఎస్ ప్రసాద్, డైరెక్టర్లు సోమవరపు రామారావు, పసుపులేటి నర్సింహారావు, వీరంకి పోతురాజు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం త్రివిక్రమరావు సౌజన్యంతో శ్రీరామ భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. జుఝవరం శ్రీరామపాదం భక్త బృందం ఆర్గనైజర్ కాగిత బ్రహ్మయ్య, విశ్వహిందూ పరిషత్ పామర్రు మండల అధ్యక్షుడు గార్లపాటి కొండలు శ్రీనివాసరావు, భక్త బృందం ప్రతినిధులు జొన్నలగడ్డ గిరిరా



శ్రీరామ పాదం భక్తులకు స్వాగతం పలుకున్న కళాపరిషత్ సభ్యులు

జు, పోచిన నాగ శ్రీనివాసరావు, కొండేటి గణపతి, గోళ్ల కొండలరావు, కాజ సుబ్బమ్మ,ఆకునూరి వీరమ్మ, మొగళ్ల దుర్గ తదితర 72 మంది భక్తులు గత 15 ఏళ్లుగా 9 రోజుల పాటు జుఝవరం నుంచి పామర్రు, నందివాడ, ద్వారకా తిరుమల మీదుగా 300 కిలో మీటర్ల నడుచుకుంటూ శ్రీరామ జయ రామ జయ జయరామ అనే నామ జపం చేసుకుంటూ ఏప్రియల్ 6వ తేదీన భద్రాచలం చేరుకుని స్వామివారి కల్యాణం తిలకిస్తారు.

హోమియో కళాశాలకు పూర్వ వైభవం తీసుకొస్తా

ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడటౌన్: దేశంలోని విశిష్టత కలిగిన డాక్టర్ గురురాజు హోమియో కళాశాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. కళాశాల సమస్యలను విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు శుక్రవారం ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సీట్లు కోల్పోకుండా సహకరించిన ఎమ్మెల్యేకు విద్యార్థి సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయంతో తరగతులకు హాజరు కావాల్సి వస్తుందని ఎమ్మెల్యేకు వివరించారు. తమకు కనీస సౌకర్యాలు లేవని, రోగులకు మౌలిక వసతులు కల్పించే పరిస్థితి లేకపోవడంతో దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్సలు చేయించుకునేందుకు ఆసు



ఎమ్మెల్యే రామును కలసిన విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు

పత్రికి వచ్చే రోగులకు ఇబ్బందిగా మారిందని చెప్పారు. నూతన భవన నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన భవన నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా కృషి చేస్తానన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యున్నతికి కృషి చేస్తా

పామర్రు: వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ కృష్ణా జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన తాడిశెట్టి శ్రీనివాసరావును స్థానిక ఆలీ కాంప్లెక్స్‌లో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీలో సీనియర్ నాయకులుగా ఉంటూ పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన శ్రీనివాసరావును జిల్లా అధ్యక్షుడిగా నియమించడం అభినందనీయమని తెలిపారు. పార్టీ కోసం కృషి చేసిన వ్యక్తులను వైఎస్సార్ సీపీ ఎప్పుడూ మర్చిపోదన్న విషయం మరోసారి రుజువైందని చెప్పారు. పార్టీ అభ్యున్నతికి కృషి చేసిన వారికి ఎప్పుడూ సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం శ్రీనివాసరావును పుష్పమాలలు, శాలువాలతో సత్కరించారు. తనకు ఇంత మంచి సముచిత స్థానం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ , ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.గౌతమ్‌రెడ్డికి తాడిశెట్టి



ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తాడిశెట్టిని అభినందిస్తున్న పార్టీ నాయకులు

ధన్యావాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభ్యున్నతి కోసం మరింతగా కష్ట పడతానని వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, పార్టీ నాయకులు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, బొమ్మారెడ్డి మాధవరెడ్డి, వార్డు సభ్యులు ఆరేపల్లి శ్రీహరి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పెంచాలి

ఆర్జేడీ డాక్టర్ శోభారాణి

పామర్రు: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రానున్న విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు విరివిగా పెరిగేలా సిబ్బంది కృషి చేయాలని కళాశాల విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. శోభారాణి తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అడ్మిషన్లు పెంచే లక్ష్యంతో క్యాంపెయిన్ నిమిత్తం, అడ్మిషన్స్ కన్వీనర్ డాక్టర్ కేఆర్‌జీ శేషు కుమార్ సొంత నిధులతో రూపొందించిన అడ్మిషన్స్ కరపత్రాలను, అడ్మిషన్స్ కాంపెయినింగ్ ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. గత ఏడాదిలో అడ్మిషన్లు పెరగడం హర్షణీయమని చెప్పారు. ఈ ఏడాది కూడా అడ్మిషన్లు పెంచగలిగితే రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి కళాశాలలో సైన్సు గ్రూపు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందరూ సమష్టిగా ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని



కళాశాల అడ్మిషన్ కాంపెయిన్ బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్‌జెడీ శోభారాణి తదితరులు


కోరారు. కళాశాలలో జేకేసీ డిజిటల్ క్లాస్ రూమ్స్, 4 ఎకరాల విశాల క్రీడాప్రాంగణం, విద్యార్థులకు ప్రభుత్వ పథకాల వర్తింపు, డాక్టరేట్ కలిగిన స్టాఫ్ ఉన్నారని, వీరి సేవలను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, పీడీ పి.శ్రీనివాసరావు, అధ్యాపకులు డాక్టర్ డి.రవి, ఇ.సునీత తదితర టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

పామర్రు: వేసవిలో పీఎండీఎస్ (62 రకాల విత్తనాల కిట్లు) ద్వారా ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ సాగు వేయడం వల్ల భూమి గుల్లబారి, భూమిలో సేంద్రియ కర్బనం పెంపొందుతుందని ఏడీఏ స్వర్ణలత తెలిపారు. స్థానిక మార్కెట్‌యార్డులో ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (ఏపీసీఎన్ఎఫ్) ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక పీఎండీఎస్–2025పై అవగాహన సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పై సాగు వలన భూమిలో నీటి నిల్వల సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. భూసారం పెరగడం వలన దిగుబడులు పెరుగుతాయని పేర్కొన్నారు. పెరటిలో కూరగాయల పెంపకంలో సేంద్రియ పద్ధతిని పాటించాలని సూచించారు. ఏపీసీఎన్ఎఫ్ ఖరీఫ్ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పామర్రు ఏవో శివనాగరాణి, ఏపీఎం సీహెచ్ తిరుపతయ్య, ఏపీసీఎన్ఎఫ్ పామర్రు శైలజ , సీఆర్పీలు, డ్వాక్రా గ్రూపుల వీవోఏలు, రైతులు పాల్గొన్నారు.

350 మంది రక్తదానం

గుడ్లవల్లేరు: శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ, గుడివాడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మచిలీపట్నం రెడ్ క్రాస్ సొసైటీ మెగా రక్త దాన శిబిరం శుక్రవారం నిర్వహించింది. శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. రక్త దానం చేయడం మహోపకారమని ఆయన అన్నారు. 350 మంది విద్యార్థుల నుంచి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు రక్తాన్ని స్వీకరించారు. కళాశాల సలహాదారు డాక్టర్ పొట్లూరి రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ డా.వి.నవీన్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ ఎం.శివశంకర్, సి.హెచ్.శ్రీనివా



సరావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, రోటరీ క్లబ్ సభ్యులు టి.రాజశేఖర్, జి.కిరణ్‌బాబు, కె.వేంకటేశ్వరరావు, ఎ.సుబ్రహ్మణేశ్వరరావు, ఎన్.ప్రసాద్, జి.టి.ఎస్.వీరేంద్ర, రెడ్ క్రాస్ కృష్ణా జిల్లా సెక్రెటరీ భవిరి శంకర్‌నాథ్ డాక్టర్ డి.హేమంతయ్య, డాక్టర్ శివప్రసాద్, మెడికల్ ఆఫీసర్‌లు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్‌కు ఎల్‌సీడీలు వితరణ

కైకలూరు: సీసీ టీవీల ద్వారా పర్యవేక్షణ నిమిత్తం రూ.లక్ష విలువ చేసే రెండు ఎల్‌సీడీ టీవీలను కైకలూరు మొబైల్ షాప్ వెల్ఫేర్ అసోషియేషన్ టౌన్ స్టేషన్‌లో పట్టణ సీఐ పి.కృష్ణకు శుక్రవారం అందించారు. సీఐ మాట్లాడుతూ కైకలూరు టౌన్ పరిధిలో ప్రజా భద్రతను మెరుగుపరచేందుకు, నేర నియంత్రణ, ట్రాఫిక్ పర్యవేక్షణ బలోపేతం చేయడానికి సీసీటీవీలను దాతల సాయంతో అమర్చామన్నారు. ఎల్‌సీడీ టీవీలు అందించిన మొబైల్ దుకాణదారులను అభినందించారు. టౌన్ ఎస్ఐలు డి.వెంకట్ కుమార్, ఆర్.శ్రీనివాసులు, దాతలు వాసా విఠల్, గూడూరు మారుతి శివరామ్, లక్కింశెట్టి మోహన్, మహమ్మద్ ఫిరోజ్, మహమ్మద్ సిరాజ్, మనోజ్ పాల్గొన్నారు.